క్లుప్తంగా

త్వరలో డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయింపు



ఎల్లారెడ్డి: పట్టణంలోని సోమార్‌పేట్ వద్ద నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి త్వరలో లబ్ధిదారులకు కేటాయిస్తామని మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో 300 డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సాయిలు, రాము తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం



పెద్దకొడప్‌గల్: ఎమ్మెల్యేగా ఎన్నికై 45 ఏళ్లు పూర్తయినందున కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే సౌదగర్ గంగారాంను యూత్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పెద్దకొడప్‌గల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దోళ్ల సాయి రెడ్డి, అరవింద్, సాయినాథ్, పండరి, హన్మండ్లు, రాములు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం కోసం స్థల పరిశీలన



మాచారెడ్డి: మండలంలోని పోతారం గ్రామంలో క్రీడా ప్రాంగణం కోసం డీపీవో శ్రీనివాస్ రావు శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ క్రీడా ప్రాంగణాలను విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రమోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ సూర రవికుమార్ తదితరులు ఉన్నారు.

గౌరవ వేతనం చెల్లించాలి



బాన్సువాడ టౌన్: మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు గౌరవ వేతనం చెల్లించాలని మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం బాన్సువాడ మాత శిశు సంరక్షణ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రభుత్వం రూ.19 వేలు ప్రకటించినా అమలు చేయలేదన్నారు. శానిటేషన్ విభాగంలో పని చేసే కార్మికులకు నెలకు రూ.15,600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు దుబా స్ రాములు, కార్మికులు కమ్మర్ అలీ, సంతోష్‌గౌడ్, గంగాధర్, భారతి, సమీరా, సంగీత, అనసూయ, అనిత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి భూమి పూజ

నస్రుల్లాబాద్: మండలంలోని సంగం–హాజీపూర్ గ్రామం వరకు రూ.5.90 కోట్లతో రోడ్డు, రూ.1.65 కోట్లుతో నిజాంసాగర్ ప్రధాన కాలువపై వంతెన నిర్మాణ పనులకు బీఆర్‌ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి, ఎంపీపీ పాల్త్యా విఠల్ భూమి పూజ చేశారు.జెడ్పీటీసీ జన్ను బాయి ప్రతాప్ సింగ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మా జీద్ ఖాన్, నాయకులు పెర్క శ్రీనివాస్, వెంకట రమణ, కంది మల్లేష్, సాయి యాదవ్, బద్యానాయక్ పాల్గొన్నారు.

రెండు రోజుల్లో తిరిగి పార్టీ మార్పు

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం సర్పంచ్ జంబుక సత్తయ్య తిరిగి పార్టీ మారారు. శుక్రవారం ఎల్లారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. రెండు రోజుల కిందట పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్ సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సదాశివనగర్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో దోమల నివారణకు మందును పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బీరయ్య, ఉప సర్పంచ్ రవి, వీడీసీ చైర్మన్ కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

పొలం బాట..



దోంగ్లీ మండలం కుర్లా గ్రామంలో..

- క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు
- తడి–పొడి సాగు విధానంపై అవగాహన
- తెగుళ్ల నివారణకు సూచనలు



సదాశివనగర్ మండలం లింగంపల్లిలో వరి పంటను పరిశీలిస్తున్న ఏఈవో హారిక

సాక్షి, నెట్‌వర్క్: వ్యవసాయ శాఖ అధికారులు పొలాల బాట పట్టారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణ, పంట దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరిస్తున్నారు. తడి–పొడి విధానం ద్వారా వరి సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. బిచ్కుంద మండలం శాంతాపూర్, బిచ్కుంద శివారులో శుక్రవారం ఏవో పోచయ్య వరి, కంది, శనగ పంటలను పరిశీలించారు. వరిలో కాండం తొలిచే పురుగు, ఉల్లికోడు పురుగు, పాము పొడతెగులు సోకినట్లు గుర్తించి వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు సూచించారు. సదాశివనగర్ మండలంలో ఏఈవోలు హారిక, కవిత సదాశివనగర్‌తో పాటు లింగంపల్లిలో సాగు చేసిన వరి పంటను పరిశీలించారు. వరిలో మొగి పురుగు నివారణకు క్లోరోపైరీఫాస్ 500 ఎంఎల్‌ను, లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్‌ను 400 గ్రాములను ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. వరి సాగులో తడి–పొడి విధానాన్ని పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని దగ్గి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఈవో లక్ష్మితో కలిసి పద్మపని స్వచ్ఛంద సంస్థ జిల్లా కో–ఆర్డినేటర్ అమృత్ రాజేందర్ రావు రైతులకు సూచించారు. దోంగ్లీ మండలంలోని కుర్లా గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఈవో సమ్రిన్ రైతులతో కలిసి వరి పంటను పరిశీలించి అధిక దిగుబడుల కోసం పలు సూచనలు చేశారు. ఎల్లా రెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామంలోఏఈవో రా జాగౌడ్ వరి పంటకు ఆశించిన మొగి పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. పీఎం కిసాన్‌కు సంబంధించి తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. లింగంపేట మండలంలోని పర్మళ్ల గ్రామంలోని రైతవేదికలో పంటలకు ఆశించిన తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రశాంత్‌కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామంలో ఏఈవో మన్యూష వరి పొలాలను పరిశీలించారు. రైతులు తక్కువ సాగు నీటితో వరి పండించాలని, ఇందుకోసం నీటిపొదుపు గొట్టాల పద్ధతి వినియోగించాలని పద్మఫణి స్వచ్ఛంద సేవా సంస్థ సమన్వయకర్త రజిత కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డిలో కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్స్, పద్మఫణి సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. అనంతరం నీటి పొదుపు గొట్టాలను రైతులకు పంపిణీ చేశారు.



దగ్గిలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు



రాజంపేట మండలం శివాయిపల్లిలో..



కళ్యాణిలో రైతులతో మాట్లాడుతున్న ఏఈవో

కంటి పరీక్షలు చేయించుకోవాలి

లింగంపేట: కంటి వెలుగు కేంద్రాలకు వెళ్లి ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని భవానీపేటలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ గరీబున్నీసాబేగం, సర్పంచ్ నర్సమ్మ, ఉపసర్పంచ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి, వైద్యాధికారి హిమబిందు, ఎంపీటీసీ సురేందర్ పాల్గొన్నారు.

పిట్లం: మండలంలోని హస్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపీడీవో వేంకటేశ్వర్లు తనిఖీ చేశారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకరావాలని సిబ్బందికి సూచించారు.



భవానీపేటలో మాట్లాడుతున్న ఎంపీడీవో

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మహ్మద్ అబ్దుల్ అలీ పరిశీలించారు. అవసరమైనవారికి కంటి అద్దాలు పంపిణీ చేయాలని సూచించారు.

విద్యుత్ సరఫరా నిలిపివేయడం దారుణం

కామారెడ్డి టౌన్: చాకలి కులస్తులకు ప్రతి నెల 250 యూనిట్ల వరకు సరఫరా చేస్తున్న ఉచిత విద్యుత్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌కోకు బిల్లులు చెల్లించలేదని ధోబీగాట్లు, లాండ్రీ దుకాణాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం దారుణం అని జిల్లా చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రాజయ్య పేర్కొన్నారు. కామారెడ్డిలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిరుపేదలైన చాకలి కులస్తులను ట్రాన్స్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు కుప్పరాల సంగయ్య, పోరి సంజీవులు, పుత్తనూరు శంకర్, ఎల్లారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ లింగం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రాజయ్య

కేసీఆర్ అబద్ధపు పాలన



చిన్న శక్కర్గాలో ప్రచారం చేస్తున్న అరుణతార

మద్నూర్: సీఎం కేసీఆర్ అబద్ధపు పాలనతో ప్రజలు విసిగిపోయారని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార పేర్కొన్నారు. గడపగడకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె చిన్న శక్కర్గాలో నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు చాట్లావార్ హన్మండ్లు, కోండా విరేశం, వెంకట్‌కాలే, శివాజీ పటేల్, మల్లికార్జున్‌దేశాయ్, ధర్మ, గడ్డి తుకారం, రాజు, విష్ణు, శంకర్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక



రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు

భిక్కనూరు: మండలంలోని ర్యాగట్లపల్లి రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్ను సంతోషరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగన్నగారి నడిపి మల్లారెడ్డి, కోశాధికారిగా ఆకిటి గంగారెడ్డి, సహాయ కార్యదర్శిగా సామ రవిందర్‌రెడ్డి, సలహాదారుడిగా ధర్మగారి పెద్దమల్లారెడ్డి, ఎన్నికయ్యారు.

పదివేల ఏళ్ల నాటి అవశేషాలపై అధ్యయనం



శాసనాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎంఏ తెలుగు విద్యార్థులు శుక్రవారం కాకతీయ రుద్రమదేవి కాలంలో (1264 ఏడాది) చెక్కిన బండరామేశ్వరపల్లి శాసనంతో పాటు ఎల్లంపేట సమీపంలోని పదివేల ఏళ్ల కిందటి ఆదిమానవుల ఆవాసాలు, రాతి చిత్రాలు, వారు వాడిన రాతి పరికరాలు, వాటి అవశేషాలను అధ్యయనం చేశారు. కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు వి.శంకర్ మాట్లాడుతూ మాచారెడ్డి మండలంలోని బండరామేశ్వరపల్లి, ఎల్లంపేట సమీపంలోని ఆదిమానవుని ఆవాసాలను ఎంఏ తెలుగు విద్యార్థులు అధ్యయనం చేశారన్నారు. బండరామేశ్వరపల్లి ప్రాచీన శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయం, మఠం రాళ్ల తండాల్లో శాసన, భాష చారిత్రక విశేషాలపై కూడా అధ్యయనం చేసినట్లు తెలిపారు. విద్యార్థుల వెంట కళాశాల చరిత్రశాఖ అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్, అధ్యాపకులు ఎం.రామస్వామి, శ్రీవేణి, లక్ష్మణ్, వినోద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు త్వరలో శ్రీకారం



ఎల్లారెడ్డి: నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరు కావాలని మంత్రి కేటీఆర్‌ను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం హైద్రాబాద్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిశారు. త్వరలో చేపట్టనున్న కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రతి మొక్కను కాపాడాలి

సదాశివనగర్: హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సూచించారు. వాటర్‌డే సందర్భంగా మోడెగాం గ్రామంలో శుక్రవారం ఆయన మొక్కలకు నీళ్లు పోశారు.

లింగంపేట: మండలంలోని ముంబోజీపేట గ్రామ శివారులో ఏర్పాటు చేసిన నర్సరీని ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి పరిశీలించి ప్రతి మొక్కను కాపాడాలని సిబ్బందికి సూచించారు.

పిట్లం: నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీవో బ్రహ్మం పేర్కొన్నారు. పిట్లం మండలంలోని రాంపూర్ గ్రామంలో ట్యాంకర్ సహాయంతో మొక్కలకు నీళ్లు పోశారు.



ముంబోజీపేట నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

ప్రధాని దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

కామారెడ్డి టౌన్: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి తక్కువ నిధులు కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను శుక్రవారం కామారెడ్డిలో దహనం చేశారు. కోవిడ్ సమయంలో దేశ వ్యాప్తంగా ఉన్న పేదలను ఆదుకున్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే దిశగా బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, నాయకులు ఐరేని సందీప్, జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్

దోమకొండ: మండలంలోని అంబారిపేట గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గోదాం నిర్మాణ పనులకు జెడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేంకుమార్ శుక్రవారం భూమిపూజ చేశారు. పనులు పూర్తయితే రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ ఏండీ సలీం, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ వనిత, రైతుబంధు బీబీపేట మండల అధ్యక్షుడు నాగరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నాయకులకు కండువా కప్పుతున్న సుభాష్‌రెడ్డి

ఎల్లారెడ్డి: పీసీసీ కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారికి సుభాష్‌రెడ్డి పార్టీ కండువా కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, కాశీరాం, పరంధాములు తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో ‘జెండా తాత’ మృతి



సాయిలు (ఫైల్)

సదాశివనగర్: మండల కేంద్రంలో జెండా తాతగా ప్రసిద్ధి చెందిన హోటల్ చిన్న సాయిలు (82) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక గాంధీచౌక్ వద్ద 1975 నుంచి ఆయన ప్రతి ఏటా జనవరి 26, ఆగస్టు15న జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఎంతో మంది సర్పంచ్‌లు మారినా గాంధీచౌక్ వద్ద జెండా ఎగురవేసేందుకు ఆయనకే అవకాశం ఇచ్చేవారు. గ్రామంలో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు 1975లో 15 మంది సభ్యులు సంఘం ఏర్పాటు చేశారు. ఆ సంఘానికి సాయిలు ఉపాధ్యక్షుడిగా కొనసాగారు. జెండా ఎగురవేసిన అనంతరం సొంత డబ్బులతో కొనుగోలు చేసిన మి ఠాయిలను విద్యార్థులకు పంచుతూ జెండా తాతగా పేరు గడించారు. జాతీయ జెండాను ఎగురవేస్తూ నేటి యువతరానికి స్ఫూర్తినిచ్చిన సాయిలు మరణం తీరని లోటని గ్రామస్తులు పేర్కొన్నారు.

కాంగ్రెస్ గెలిస్తే పోడు భూములకు పట్టాలు



సోమ్లానాయక్ తండాలో పాదయాత్ర చేస్తున్న కాసుల బాలరాజు

బాన్సువాడ రూరల్: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పోడు భూములకు పట్టాలు ఇస్తామని పీసీసీ కార్యవర్గ సభ్యుడు కాసుల బాలరాజు పేర్కొన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని సోమ్లానాయక్ తండా, కోనాపూర్, పులిగుండుతండా, హన్మాజీపేట్, కాద్లాపూర్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఇందిరమ్మ రాజ్యం మాదిరి బడుగు బలహీన వర్గాలకు మేలు చేకూరుతుందని బాలరాజు పేర్కొన్నారు. నాయకులు అబ్దుల్, ఉద్దర హన్మాండ్లు, నారాయణ, మాసాని శేఖర్‌రెడ్డి, రంగరి సంజీవులు, రాములు, ఫారుఖ్, నార్ల రఘు, లంబాడచందర్, అక్బర్, నారాయణరెడ్డి, శ్రీనివాస్, సాయిలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ప్రతి ఒక్కరు భక్తితో మెలగాలి



సదాశివనగర్: ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి వడ్డెపల్లి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని యాచారం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగదాంబ దేవి ఆలయ వార్షికోత్సవం ఆయనతో పాటు మదన్‌మోహన్‌రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ లత రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం..

సదాశివనగర్ మండలంలోని వజ్జపల్లి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రం నర్సయ్య, ఉప సర్పంచ్ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నృసింహుడి సేవలో పబ్లిక్ ప్రాసిక్యూటర్



మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నరసింహస్వామిని కామారెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్ అశోక్ శివరాం నాయక్ దంపతులు శుక్రవారం దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో కప్పి సత్కరించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ అభివృద్ధికి వేల్పూర్ మండలం పడ్కల్ గ్రామానికి చెందిన బొంబోతుల నరేశ్‌గౌడ్ రూ.20,115 విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డికి అందజేశారు.

సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన



నస్రుల్లాబాద్: మండలంలోని హనుమాన్ తండాలో జగదాంబ, సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బంజారాలకు ఎన్నో రకాలుగా ప్రయోజనం కల్పుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాల్త్య విఠల్, జెడ్పీటీసీ జన్నుబాయి, నాయకులు పోచారం సురెందర్ రెడ్డి, పెర్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా బాధితులకు సామగ్రి పంపిణీ



సామగ్రిని అందజేస్తున్న సర్పంచ్ మనోరమ

భిక్కనూరు: మండలంలోని గుర్జకుంట గ్రామంలోని ఫైలేరియా బాధితులకు ప్రభుత్వం సరఫరా చేసిన ప్లాస్టిక్ సామగ్రిని సర్పంచ్ మనోరమ రమేషరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రమేషురెడ్డి, సాయిరెడ్డి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

పిట్లం: మండలంలోని తీమ్మనగర్ గ్రామంలో మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.78 లక్షలతో నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులను శుక్రవారం మండల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు విజయ్ పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్, తీమ్మనగర్ సహకార సంఘం చైర్మన్ సాయిరెడ్డి ఉన్నారు.



భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న విజయ్

ప్లాస్టిక్‌ను నిషేధించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో భానుప్రసాద్

నస్రుల్లాబాద్: ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో భానుప్రసాద్ సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో వోడీఎఫ్ ప్లస్‌లో భాగంగా ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా విధించాలని ఆదేశంచారు. ఏపీవో అక్మల్, ఎంపీవో అనిత తదితరులు పాల్గొన్నారు.